REGD. No. HNL 18 ESTD: 1930 22-6-1990 శుక్రవారం రు. 1.50 పై

# జమీన్ రైతు

**Greetings To**

Rtn. K. V. CHALAMAIAH

On the eve of the marriage of his son Venkata Nagaraja on 17th June at Proddutur and blessings to the couple.

Rtn. D. C. Haribabu

సంపుటి: 61 సంచిక 25 స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు * * మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి సంపాదకుడు: నెల్లూరు శోభేంద్రప్రసాద్

## తండ్రుల పదవులను అమ్మేస్తున్న తనయులు!

పోస్టింగ్ కావాలా? 40 వేలు. బదిలీ (ట్రాన్స్‌ఫర్) అంటావా? 20 వేలు ప్రస్తుతం రేటు అది. ఆరోగ్య వైద్య శాఖలో నేటి స్థితిగతులు ఇట్లా వున్నాయని ఆంధ్రలోకం కోడై కూస్తున్నది. ఆరోగ్య శాఖామంత్రి తరచు అనారోగ్యకారణంగా ఆస్పత్రి పాలౌతున్నారు. వారికీవిషయం తెలియదా? తెలుసునని కొందరంటారు కాని, ఆయన కుమారుని పట్టుకుంటే పైన చెప్పిన రేట్లకు పనులు అవుతున్నాయని ఎక్కడబడితే అక్కడ వినవస్తున్నది ప్రతిమంత్రికీ ఇలాంటి ప్రమాదాలు వుంటూనే వుంటాయి. కాని శ్రీనివాసులు రెడ్డికి సహ స్టోరీకి జాస్తిగా వున్నదంటున్నారు. చెన్నారెడ్డిలేనప్పుడు ఆషామాషీగా శ్రీనివాసులురెడ్డి కుమారుడు విజృంభించాడు. రాష్ట్రంలో ఏ మూలకువెళ్ళినా, ఆరోగ్య వైద్యశాఖలో పనికావాలంటే శ్రీనివాసులు రెడ్డి కుమారుడిని పట్టుకోమంటున్నారు. విప్పలేకుండా పొగవస్తుందా? ఇది ప్రమాదకరమైన పుకారు. కనుక శ్రీనివాసులురెడ్డి జాగ్రత్త వహిస్తారా? ఈ విషయం ఇలావుండగా మరోవదంతి వచ్చి పడింది! అది వాస్తవానికి మరీదగ్గరగా వున్నది!

విద్యాశాఖలో బదిలీలకు ఇది సీజన్.

**రాజధాని రాజకీయాలు**
**మా ప్రత్యేక విలేఖరి**

ఉన్నత విద్యాశాఖ మంత్రి రోశయ్య చాలా బిజీగావున్నారు. చెన్నారెడ్డి తరువాత ఆయన ప్రాధాన్యత పెరిగిపోయింది. ఆర్థిక, విద్యుచ్ఛక్తి శాఖలు చూచుకుంటున్నారు. మధ్యలో విద్యాశాఖవచ్చిపడింది రోశయ్య దృష్టిలో ఇదొక న్యూసెన్స్ కానీ ఇందులోనూ గిట్టుబాటువుందని ఆయనకుమారులు గ్రహించారంటున్నారు చిల్లరకొట్టు పెట్టి చిలర కొట్టుడు ఆరంభించారంటున్నారు. లెక్చరర్ల ట్రాన్స్‌ఫర్లకు 10 నుండి 20 వేల వరకూ రేటుపలుకుతున్నదట. ఈ విషయంకూడా రాష్ట్రవ్యాప్తంగాపొక్కింది. దీనికితోడు విపరీతంగా సిఫారసులు వచ్చాయి ఉన్నత విద్యాశాఖ కమీషనర్ వెంకటశివయ్య దరఖాస్తులమోజులో యీ వత్తిడులకు తట్టుకోలేకపోతున్నారు. మూడేళ్ళలోపు ట్రాన్స్‌ఫర్లు చేయరాదు గదా? కాని ఏదో ఒకవంకతో ఎం.ఎల్.ఏ.ల ఒత్తిడి ఎక్కువైంది అందరూ ఏవో కారణాలు చెబుతున్నారు రోశయ్య కష్టాల్లో పడ్డారు కాని ఆయన కుమారులకు యిలాంటి కష్టాలు లేవంటున్నారు. బదిలీ చేయించుకోదలచినవారు డబ్బు పుచ్చుకొని ధైర్యంగావున్నారు. డబ్బున్నవారిదేరాజ్యం అని యీ పంతులు ధైర్యంగా చెబుతున్నారు రోశయ్య దృష్టికి యీవిషయం

—కారవ 8 వ పేజీలో

## నక్సలైట్ల సమస్యను సమర సింహారెడ్డి సాహసంగా ఎదుర్కొన్నాడు

నక్సలైట్లను దీను ముఖ్యమంత్రిలేదనే లోపంరాకుండా చూస్తున్నారు రోశయ్య, సమరసింహారెడ్డిలు! పరిపాలనకు కొత్త అయినా సమరసింహారెడ్డి విషయంలో ఆ లోపం కన్పించకంలేదు అసెంబ్లీలో ప్రతిపక్షం తరఫున నిలబడి ఎంత విసురుగా, దురుసుగా విమర్శనాస్త్రాలు సంధించారో, ప్రభుత్వంలో కూర్చుని అంతే చురుకుగా పాలనాదేశాలు జారీచేస్తున్నారు.

ముఖ్యమంత్రిలేనిసమయంలో నక్సలైట్ల వంటి సున్నితమైన, సంక్లిష్టమైనసమస్యతో తలపడవలసిరావటం కష్టమైన విషయమే. పై పెచ్చు నక్సలైట్లపట్ల అనుసరిస్తున్న ఉదారవైఖరి నుంచి, కఠినచర్యలకు ఒక్కసారిగా మారవలసిన పరిస్థితులలో సమరసింహారెడ్డిసాహసం కోల్పోకుండా, తడబాటు లేకుండా పోలీసు శాఖను నడిపించారు. ఈ బంద్‌ను ఎదుర్కోవడంలో విఫలమైనట్లయితే ప్రభుత్వంపట్ల ప్రజలలోవిశ్వాసంసన్నగిల్లే ప్రమాదం ఏర్పడి వుండేది నక్సలైట్లను రెచ్చగొట్టే ధోరణి కన్పించకుండా, ప్రభుత్వం దానికి లొంగిపోయిందనే ప్రచారం జరగనివ్వకుండా ఉభయతారకంగా నిర్ణయాలు తీసుకోవలసిన క్లిష్ట సమయంలో రోశయ్య సమరసింహారెడ్డి లిద్దరూ సంయమనంతో వ్యవహరించారు.

నక్సలైట్ల బెదిరి పులు, ప్రభుత్వం

**తెలంగాణా బంద్‌లో**
**విజయ మెవరిది?**
**వైఫల్య మెవరిది?**

ప్రతి సవాళ్లతో బంద్ సమయంలో అరాచక పరిస్థితులు తాండవిస్తాయన్న, ఆందోళన, భయం రాష్ట్రమంతటా కన్పించింది. పోలీసులు, నక్సలైట్లు ఒకరికొకరు తలపడే పరిస్థితి ఎదురైవుంటే, అదే జరిగి వుండేది కూడా! కాని ప్రభుత్వం పెద్ద ఎత్తున పోలీసులను మొహరించడంతో

—కారవ 8 వ పేజీలో

Estd 1983

PHONE : 6648

NELLORE CENTRAL SCHOOL
NCS
DISCIPLINE DUTY DEVOTION
NELLORE

# Nellore Central School

**Rohini Nagar, NELLORE.**

(Affiliated to Central Board of Sec. Education, New Delhi)

**Results of All India Secondary School Exam. 1990**

**Total No. of Students Appeared 14 (All First Classes)**

**Passed 14**

**70% and above marks 7 Students**

**60% and above marks 7 Students**

**K. S. RAO**
CORRESPONDENT

# నారాయణ కోచింగ్ సెంటర్

14/72, హరనాధపురం, నెల్లూరు ఫోన్: 2052

**1990 EAMCET** పరీక్షనందు ఉత్తమర్యాంకులు సాధించిన మా విద్యార్థుల కొందరి వివరాలు.

వీరికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు

| H. T. No. | NAME | RANK | H. T. No. | NAME | RANK | H. T. No. | NAME | RANK |
|---|---|---|---|---|---|---|---|---|
| 46406 | కె. మధుసూధనరెడ్డి | 12 | 89689 | ఆర్. రామమూర్తి | 627 | 89091 | వి. నరసింహారెడ్డి | 1358 |
| 77444 | సుధీర్ | 16 | 28041 | ఎమ్. రవికుమార్ | 631 | 77640 | డి. సాయిలక్ష్మి | 1383 |
| 86088 | సి. కాంచనేశ్వరయ్య | 25 | 80695 | డి. నారాయణరెడ్డి | 662 | 88864 | యం. రామచంద్రయ్య | 1405 |
| 21562 | సి. యస్. శాస్త్రి | 32 | 87588 | ఎస్. జమీరుద్దీన్ | 666 | 87660 | పి. హేమలత | 1458 |
| 44802 | బి. ఆర్. కె. పవన్‌కుమార్ | 33 | 20781 | ఆర్. రామకృష్ణ | 668 | 84086 | యస్. రమేష్ | 1408 |
| 82318 | శ. శామ్సన్ సుజిత్‌కుమార్ | 36 | 71691 | ఎన్. ఎన్. రెడ్డి | 683 | 46627 | యస్. శివరామకుమార్ | 1418 |
| 77499 | ఇందిరా | 85 | 47899 | బి. నాగేశ్వరరావు | 684 | 96926 | సిహెచ్. గౌతమ్ | 1426 |
| 77719 | ఎం. రమేష్ | 94 | 88168 | పి. శివానంద పండిట్ | 687 | 88827 | కె. నాగయ్య | 1477 |
| 78886 | వి. చంద్రశేఖరరెడ్డి | 111 | 48807 | ఎస్. వరప్రసాద్ | 708 | 89469 | అనిత | 1488 |
| 48878 | వేణుగోపాలరెడ్డి | 140 | 48685 | పి. వనజ | 713 | 80704 | వి. చంద్రమోహన్ | 1511 |
| 47694 | కె. వసుదేవమూర్తి | 144 | 40075 | కె. మల్లారెడ్డి | 716 | 27 82 | వి. శ్రీకాంత్‌రెడ్డి | 1514 |
| 27082 | ఎ. శ్రీకాంత్‌రెడ్డి | 154 | 89212 | యం. లలిత | 729 | 44648 | మోహన్‌బాబు | 1532 |
| 85994 | ఎల్. ధనుంజయరెడ్డి | 154 | 85997 | ఆశాధరమ్ | 737 | 50719 | డి. వి. వి. రామానుజా భట్టారాద్యులు | 1545 |
| 82216 | పద్మజ | 163 | 85992 | పి. మోహన్‌కృష్ణ | 751 | 16916 | కె. శ్రీనివాసరెడ్డి | 1549 |
| 78829 | ఎ. రాజశేఖరరెడ్డి | 184 | 88432 | పి. స్వామి | 754 | 86085 | జె. వెంకటనారాయణ | 1581 |
| 88277 | కె. వెంకటరెడ్డి | 190 | 86449 | యం. శ్రీహరి | 834 | 47659 | జి. వెంకటేశ్వర్లు | 1587 |
| 45884 | కె. శివరామకృష్ణ | 201 | 24770 | యం. వినయకుమార్ | 658 | 42794 | కె. అంజిరెడ్డి | 1598 |
| 88825 | కె. శివప్రసాదరెడ్డి | 205 | 85126 | వై. శివరామకృష్ణ | 661 | 79291 | బి. రామచంద్రారెడ్డి | 1598 |
| 68069 | కె. శ్రీధర్ | 180 | 88653 | సి. శ్రీనివాసులు | 888 | 88892 | ఎస్. దేవనాథ్ బాబు | 1632 |
| 48502 | ఎమ్. శ్రీధర్ | 249 | 14828 | కె. రాంబాబు | 924 | 44119 | ఎస్. రామమూర్తి | 1642 |
| 88000 | బి. ఎస్. చక్రవర్తి | 291 | 87175 | జి. ఆనంద ప్రకాష్‌బాబు | 953 | 89802 | టి. వెంకటేశ్వరరెడ్డి | 1652 |
| 89701 | కె. ప్రతిభరాజు | 295 | 61018 | పి. రమేష్ | 957 | 89448 | యం. ప్రతాప్ | 1659 |
| 88778 | తిరుమల | 344 | 85998 | హెచ్. రాజేష్‌ఖన్నా | 971 | 89487 | కె. కె. రవీంద్ర | 1744 |
| 84087 | పిహెచ్. వెంకటప్పయ్య | 350 | 80537 | డి. రామబ్రహ్మంరెడ్డి | 974 | 91686 | జి. సత్యనారాయణ | 1766 |
| 85557 | కె. వి. రాజు | 381 | 88169 | వి. నరసింగరావు | 981 | 48728 | కె. సునంద కుమార్ | 1768 |
| 48974 | వై. బాలాజీనాయుడు | 391 | 28182 | డి. సునీల్‌కుమార్ | 993 | 80718 | ఎస్. శేషయ్య | 1791 |
| 87481 | ఎల్. ఆర్. శ్రీనివాసరావు | 405 | 52888 | బి. శ్రీధర్ | 995 | 12999 | జి. శ్యామసుందర్ | 1799 |
| 42729 | కె. కిషోర్ | 415 | 44879 | ఎ. వి. నరసారెడ్డి | 1027 | 44918 | డి. జగన్‌మోహన్‌రెడ్డి | 1810 |
| 18808 | సి. కిశోర్‌రెడ్డి | 424 | 88966 | సిద్ధారెడ్డి | 1027 | 44474 | పి. వేణుమాధవ్ | 1814 |
| 85404 | జి. వి. సురేష్‌నాథ్‌రెడ్డి | 454 | 80779 | యం. కిరణ్‌కుమారరెడ్డి | 1057 | 62911 | బి. శ్రీనివాసరావు | 1844 |
| 81122 | యం. రాజ్‌కుమార్ | 466 | 89055 | టి. సత్యనారాయణ | 1068 | 38002 | యం. అనూరాధ | 1849 |
| 87052 | పిహెచ్. శ్రీనివాస్ | 472 | 42584 | బి. దిలీప్‌కుమార్ | 1104 | 48668 | కె. రాంబాబు | 1856 |
| 46411 | పి. వి. వెంకటసూర్యప్రసాద్ | 488 | 88991 | బి. వి. సుబ్బారావు | 1118 | 44760 | ఎస్. కోదండరామస్వామి | 1898 |
| 88984 | టి. రమేష్ | 492 | 88498 | పి. సి. ఎల్. ఎన్. మూర్తి | 1128 | 58086 | యు. రాఘవేంద్ర | 1889 |
| 88882 | పి. వి. సాయిప్రతాప్ | 438 | 81047 | పి. ఆదినారాయణ | 1157 | 85778 | ఎ. అబ్దుల్‌రజాక్ | 1896 |
| 27160 | ఎస్. శ్రీధర్‌రెడ్డి | 445 | 88465 | షేక్ రహంతుల్లా | 1160 | 45488 | ఎస్. జహీర్ అహమద్ | 1906 |
| 28164 | ఎమ్. కృష్ణమూర్తి | 474 | 89111 | కె. సాయికుమార్ | 1164 | 86182 | కె. మారుతి ప్రసాద్ | 1915 |
| 89158 | ఎస్. ప్రకాష్‌రావు | 510 | 85214 | కె. ఓబెద్ జ్ఞానప్రకాశ్ | 1176 | 38847 | కె. సాయిశ్రీధర్‌బాబు | 1920 |
| 46598 | వి. ఉమామహేశ్వరశాస్త్రి | 541 | 88849 | కె. రమేష్ | 1188 | 49185 | జి. రవీంద్ర | 1926 |
| 47078 | డి. వి. వి. సత్యనారాయణ | 542 | 74244 | యం. వెంకటప్రసాద్ | 1191 | 86405 | యు. వి. పద్మజ | 1929 |
| 84880 | డి. రవిశంకర్ | 545 | 44128 | వై. హేమంతకుమార్ | 1198 | 48171 | కె. రవికుమార్ | 1943 |
| 86674 | బి. శ్రీనివాస్ | 568 | 89884 | బి. హరితాదేవి | 1276 | 87908 | ఎస్. మహబూబ్ బాషా | 1944 |
| 84650 | ఎమ్. సురేష్‌రాజు | 600 | 89422 | పి. ప్రతాపరెడ్డి | 1292 | 45786 | పి. మురళీప్రసాద్‌రెడ్డి | 1954 |
| 88204 | జి. నారాయణ | 610 | 97584 | వై. సద్గుణదేవి | 1342 | 45658 | జి. సురేంద్రనాధ్ | 1990 |
| 80880 | అరుణ | 622 | | | | 86478 | పి. డి. యం. సాయి శ్రీకాంత్ | 1998 |

మా సంస్థలో శిక్షణ పొంది ర్యాంకు సాధించిన విద్యార్థులు వారి H.T. NO. RANK మరియు PHOTO లను వెంటనే తెలియజేయగోరుతున్నాము.

## 1991 EAMCET LONG TERM COACHING

మొదటి బ్యాచ్ ఆగస్టు 2వ వారంలో / రెండవ బ్యాచ్ అక్టోబరు 2వ వారంలో ప్రారంభం.

సీటు కావలసినవారు రు. 100/- యం.ఓ. లేదా డి.డి. పంపి సీటు రిజర్వు చేసుకొనవలెను. హాస్టలు వసతి కావలసినవారు రు. 1000/- యం.ఓ. లేదా డి.డి. పంపి రిజర్వు చేసుకొనవచ్చును.

- కరస్పాండెంట్

## జమీన్ రైతు

# శ్రీలంక సంక్షోభం

శ్రీలంక మరొకసారి తీవ్రవాద దావానలంలో చిక్కుకు పోయింది. క్రౌర్యానికి, కర్కశత్వానికి మారుపేరైన ఎల్ టి టి ఇ కసాయిమూక శ్రీలంక తమిళులపై మరొకసారి తన పంజావిసిరి నరమారణహోమం సృష్టిస్తున్నది.

ఎల్ టి టి ఇ నాయకుడు ప్రభాకరణ్ నరమాంసంమరగిన పులివంటివాడు. మనుషులను పరమ క్రూరంగా చంపించి వినోదించే కిరాతకుడు. ఆధునిక ప్రపంచ చరిత్రలో హిట్లర్, స్టాలిన్‌ల సరసన నరమారణహోమం జరిపించిన దానవుడుగా తన పేరునూ నిల్పుకోవాలనుకొనే తలంపు అతడికి వుందేమో తెలియదు కాని, ప్రభాకరణ్ పైశాచిక ప్రవర్తన శ్రీలంకలో పౌరజీవితాన్ని దుర్భరం చేస్తున్నది. ఒకవ్యక్తి అధికార, అహంకార, రాక్షస ప్రవృత్తికి ఒక జాతి మొత్తం నిత్యనరకమనుభవిస్తున్నది. పులినోట్లో తలపెట్టి బ్రతుకుతున్నది.

నిజమైన పులులకైనా మనసులో ఏ మారుమూలనో కరుణ, జాలి వుంటాయేమోగాని, ఈ తమిళ పులులకు వళ్ళంతా విషమే; అడవుల్లో తిరిగే పులులు ఆకలితో వున్నంతసేపే వేటాడుతాయి; జనం మధ్య తిరిగే ఈ పులులు రాత్రింబవళ్ళు వేటా వినోదంతో వేలాది మంది ప్రాణాలు తీస్తున్నాయి.

శ్రీలంక గడ్డమీద తాము ప్రవహింపజేస్తున్న రక్తపుటేర్లతో సంతృప్తిపడని ఈ కిరాతకులు మద్రాసుకువచ్చి ఇ పి ఆర్ ఎల్ ఎఫ్ నాయకుడు పద్మనాభను దారుణంగా చంపి పారిపోయారు. బట్టికలోవ, జాఫ్నా ప్రాంతాలలో ఎల్ టి టి ఇ గెరిల్లాలు పౌరులను, పోలీసులను చంపుతున్న తీరు వింటుంటే వళ్ళు గగుర్పొడుస్తున్నది. వీరుమనుషులా రాక్షసులా అనిపిస్తున్నది.

ఎల్ టి టి ఇ పోరాడుతున్నది తమిళులకు స్వయం ప్రతిపత్తి సాధించడంకోసం. ఏ తమిళ ప్రజల కోసం పోరాడుతున్నామని వారు చెప్తున్నారో, ఆ తమిళులే ఎల్ టి టి ఇ కిరాతకత్వాలకు భయపడి దేశం వదలి పారిపోతున్నారు. లక్షలసంఖ్యలో సర్వం వదలేసి, సముద్రాన్ని ఈది భారతదేశానికి వలసవచ్చేస్తున్నారు. ఈ శరణార్థుల దయనీయ, విషాద గాధలు వింటుంటే హృదయం ద్రవించిపోతున్నది. ఎల్ టి టి ఇ లక్ష్యం తమిళుల క్షేమమే అయితే, తమిళ ప్రజలను హింసించవలసిన అవసరం లేదు. శ్రీలంకను ఒక నియంతలాగా పాలించాలన్న ప్రభాకరణ్ అధికార దాహం, రక్తపిపాస మాత్రమే ఈ నరమారణహోమానికి కారణమనడం వాస్తవం.

ఒక వ్యక్తికోసం ఒక దేశమంతా అల్లాడిపోతుంటే చూస్తూ ఊరుకోవడం సహించరాని విషయం. అందులోనూ భారతదేశ రక్షణకు భౌగోళిక స్వరూపందృష్ట్యా శ్రీలంక చాలా కీలకమైన ప్రదేశం. చిన్న ద్వీపంలో ఎల్లకాలం అశాంతి రాజ్యంచేయడం, అరాచక పరిస్థితులు నెలకొనడం మనకు క్షేమంకాదు. పొరుగుదేశంలో తోటిమానవులు అత్యంత హేయాతి హేయంగా, క్రూరాతిక్రూరంగా ప్రాణాలు కోల్పోతుంటే మౌనసాక్షులవలె ఆ నరమేధాన్ని చూస్తూ ఊరుకోవడం మానవత్వమనిపించుకోదు.

భారత శాంతి సేన కృషి బూడిదలో పోసిన పన్నీరైనందువల్ల కేంద్ర ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకోవడానికి వెనుకముందులాడుతున్నట్లుంది. ఖరీదైన ఆ తప్పిదం పునరావృతమౌతుందేమోనని భయపడుతున్నట్లుంది. కానీ ఎల్లకాలం భయసందేహాలతో కాలం వెళ్ళబుచ్చడం సమంజసం కాదు. భారత ప్రభుత్వం తక్షణం జోక్యంచేసుకొని శ్రీలంకలో తమిళుల ప్రాణాలు కాపాడడానికి, అక్కడ పౌర జీవితం తిరిగి ప్రారంభింపజేయడానికి సత్వర చర్యలు తీసుకోవడం అవసరం.


## WANTED TEACHERS

Anglo Indian and Keralites only with a goodexperience in Teaching and Proficiency in English to teach lower classes. Salary and other conditions will be finalised at the time of interviews. Apply with full bio-data and salary expected. Interview will be at Nellore.

Chaithanya Bharathi Residential School
Addanki-Prakasam (Dt) 523201


## జమీన్ రైతు

21-6-1940
16 పేజీలు అణా

### నెల్లూరు మునిసిపాలిటీ

ప్రస్తుత చైర్మన్ గారు చార్జి తీసుకొని 6 నెలలైనా ఇవరకు టౌనువారు గుర్తించదగిన ప్రయత్నించినట్లులేదు. హెల్తు డిపార్టుమెంటు హెల్తాఫీసరు, ఇంజినీయరు శాఖకు ఇంజనీయరు గారలు వుంటే చప్పుడు కాను చేయవలసినదనిది యేమిలేదని వీరి భావన. రాకరే హెచ్చు జీతాలు తీసుకొనే కమీషనర్లు చిన్న మున్సిపాలిటీల్లో వున్నప్పుడు. తక్కువ జీతంగల తాను పెద్దమున్సిపాలిటీలో ఎందుకు కష్టపడాలి అనేవుద్దేశంగూడా వున్నట్లుంది.

పేద మందివారి దయార్ద్ర హృదయులే కావచ్చుగాని టౌనుకు ఏమి లాభం? కాబట్టి టౌను అభివృద్ధికై కుదుగ్గాపనిచేసే మరో కమీషనరును కౌన్సిలువారు తెప్పించడం అవసరం.

### నెల్లూరు ముచ్చట్లు

#### జిల్లా పంచాయితీబోర్డు

ఏ కారణముచేతనైతేనేం బొడ్లవాడు ప్రెసిడెంట్ పనికి పూనుకోకపోవడం ప్రశంసార్హమే. ... రెడ్డిగారు గూడ రాజీనామాయిచ్చి, యిరుపక్షాలు పేరిటవిందు వరుసుకోండి అని అశీర్వదించి వదలిపెడితేనే బాగుంటుందని మా సలహా.

ఇరుపక్షాల పెద్దలు అందులో వుండకుండేనే బాగాసాగుతుంది.

#### నెల్లూరు స్టేషను

ప్లాటుఫారం చాలా తగ్గుకోవుంది. అంతేగాక వంకరగాగూడావుంది. అ కారణంతో రైలు యిను నిలిచినపుడు మరొకరు తలుపును వెనక్కిపెట్టిపెడితే గాని ఎక్కడానికి దిగడానికి సాధ్యం

### 50 ఏళ్ల క్రితం ఈ వారం

గారు శ్రీంగతి, ముసలివారిగతి అది చెప్పనావశ్యంగాదు

20 తేది సాయంత్రం 7 1/2 గంటలకు గూడూరుకుపొయ్యే ప్యాసింజరులో ప్రయాణీకులు దిగకముందే బెల్ యిచ్చారు, బండి కదిలింది. ఒక స్త్రీకి దిగడంలో అపాయం జరగబోతుండినది దైవికంగా తప్పిపోయింది. మరొక ప్యాసింజరు దిగడానికే అవకాశంలేక వేదాయపాళెంలోదిగి రాత్రి పూట తిరుగా నడచి నెల్లూరుకు రావలసినట్లు విన్నట్లది. ఇది ఆ ప్లాటుఫారం తగ్గు కొద్ది వంకరగావున్న లోపమే. రైల్వే అధికారులు యిది గమనించడం అవసరం.

#### తిప్పరాజువారిచేరు నోటీసు

తిప్పరాజు గోడమీద యుద్ధవార్తలు భయంకరంగా అతికియ్యకూడ దాన్ని ..., వ్రాయవద్దని పోలీసు వారు నోటీసు ఇచ్చారు.

#### బావుల బట్వాడాలో విచిత్ర పద్ధతి

దక్షిణం ఇండియాలో ఒక పల్లెటూరి జనాను దానిలో ఒక గ్రామానికి కాలువ అడ్డంగావుంది. పోస్టు జవాను అవతలి గట్టున నిలుచొని గ్రామస్తులను కేక వేస్తారు. వాళ్ళు అవతలి గట్టుకు రాగానే జాబులు విసిరేదాలను, ఏజెంట్ బుక్కును ఒకరాతికి కట్టి అవతలికి విసురువేస్తారు. గ్రామస్తులు జాబులను తీసుకొని ఏ జె ట్ పుస్తకంలో చేవ్రాలుచేసి, మరల అవతలికి విసరి వేస్తారు.

#### శ్యామసుందరరావు అస్తమయం

యువకుడు, ఉత్సాహవంతుడు, రైతు నాయకుడు, కార్యదక్షుడు, కాంగ్రెస్ సేవకుడు, ఆంధ్రరాష్ట్ర రైతు సంఘాధ్యక్షుడు, పలాస రైతు మహాసభ స్వాగత సంఘాధ్యక్షుడు, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సభ్యుడు, కాంగ్రెస్‌పార్టీ శాసనసభ సభ్యుడు, ఇచ్చాపురం పంచాయితీబోర్డు అధ్యక్షుడు ... కాపిన్నప్పు రైతెక్కరయిన పల్లెల శ్యామసుందరరావుగారి నిర్యాణ వార్త

—కారవ 10వ పేజీలో

# నిబంధనల పేరుతో చిక్కులు పెట్టేకంటే అప్పుల రద్దు పథకం రద్దుచేస్తేపోలేదా?

కేంద్రప్రభుత్వం ప్రకటించిన గ్రామీణ రుణాలరద్దు పథకం ఆచరణలో నిరుపయోగమౌతుందేమోనన్న భయసందేహాలు కల్గుతున్నాయి. ఎన్నికల సమయంలో అప్పులన్నీ రద్దుఅని ఒకేఒక మాట చెప్పారు, నియమనిబంధనల ప్రస్తావన తలేదు అధికారంలోకి వచ్చినతర్వాత ఊహించనన్ని నిబంధనలు విధించి, ఈ సదుపాయం అందరికీ అందుబాటు కాకుండా చేస్తున్నారు. బ్యాంకులకు ఈ విషయమై వారు ఇచ్చిన నిబంధనలు చూస్తుంటే ఇది ఎంతమందికి ఉపకరిస్తుందోనన్న అనుమానం కల్గుతున్నది. ఎన్నికల వాగ్దానం నెరవేర్చామని చెప్పుకో వటానికి కంటితుడుపుచర్యగా అమలుచేయ చూస్తున్నట్లున్నారు.

ఇది అన్యాయం. ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానం ప్రకారం అన్ని అప్పులను రద్దుచేయాలి; లేకుంటే ఆచరణసాధ్యంకాని వాగ్దానం చేసిన దోషానికి ప్రజలకు క్షమాపణ చెప్పి, పథకం విరమించుకోవాలి. అంతేకాని కొందరికి మాత్రమే లాభంకల్గే విధంగా ప్రవర్తించకూడదు. మిత్రపక్షాలవారు దీనిపై ఆలోచన ... అవసరం.

కోడూరు —నల్లూరు శ్యామల

### రైల్వేస్టేషన్‌కు టౌన్‌బస్ నడపాలి!

నెల్లూరు టౌను బస్‌లన్నీ మెయిన్ రోడ్‌లో తిరుగుతున్నాయే తప్ప రైల్వే స్టేషన్‌కు ఒక్క బస్సు రావడంలేదు. వలస ప్రాంతాల నుంచి కోర్టులకు వచ్చేవారు ఇబ్బంది పడుతున్నారు. 6 గంటల సమయంలో హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్, కృష్ణా ఎక్స్‌ప్రెస్‌లు రావడం ... ప్రయాణీకులతో

ఆ సమయంలో రైల్వేస్టేషన్ కిటకిటలాడుతుంటుంది ఆ సందుచూసుకొని రిక్షావాళ్ళు ఆటోడ్రైవర్లు తమ కష్టం పడ్డిన రేటు చెప్తుంటారు. రోజూ ప్రయాణించే విద్యార్థులు, ఉద్యోగులు ఆ రేటు భరించలేక దుర్భరం బస్‌ఎక్కాల దే అరటిలోమీటరు నడిచి టౌన్ బొమ్మ దగ్గరకు వెళ్ళాలి.

## జనవాణి

అక్కడ ఎక్కినా గాంధీబొమ్మ దగ్గరకు తెచ్చి వదేస్తారు

కదలుతున్న వాకనుంచేవిమిటో చూడాలంటే నెల్లూరులో ప్రైవేట్ టౌనుబస్సు ఎక్కితేచాలు. గరగరమనే ఇంజన్ హోరు, దబదబమనేరేకులచప్పుడు, కమ్ముకుపోయే పొగ, క్లీనర్ల, కండక్టర్ల కేకలతో ప్రాణం విసిగిపోతుంది. ఇంత అధ్వాన్నంగా వున్నా ఈ బస్‌లు జనంతో కిటకిటలాడుతుంటాయి. ఆర్టీసీ బస్‌లు తక్కువ మని మెరిసి నలుగురైదుగురితో ఖాళీగా వెళ్ళుతుంటాయి.

ఎమ్మెల్యే జె కె రెడ్డిగారు పూనుకొని ఉదయం సాయంత్రం, రైల్వేస్టేషన్‌కు టౌన్‌బస్‌లు నడిపే ఏర్పాటుచేయకూడదా?

విజయవాడ —బి. శివరామసింగ్

### మానవత్వంలేని ప్రభుత్వోద్యోగులు

నెల్లూరు పెద్దాస్పత్రి ఎదుగు బస్ షెల్టర్ అనుకొని అనుద్య ఒక శవం పడి వుండింది. అది కుళ్ళి కంపుకొడుతున్నా రెండుమూడు రోజులపాటు దానివైపు కన్నెత్తి చూసినవారులేరు. మునిసిపల్ అధికారులు పట్టించుకోలేదు; ఆస్పత్రి సిబ్బంది లెక్కపెట్టలేదు. ప్రభుత్వోద్యోగులలో మానవత్వం లేకుండా పోవడానికి ఇదొక నిదర్శనంగా భావించవచ్చునేమో!

నెల్లూరు —అరుణోదయవర్మ

—కారవ 10 వ పేజీలో




ONIDA CTV/VCR
SOLIDAIRE
CTV/ B & W TV
BUSH
CTV B & W TV
Authorised Dealers :
Sales & Service
Phone : 5294

SRIDEVI AGENCIES
Near Corporation Bank,
Trunk Road, Nellore 524 001

# నెల్లూరు టౌన్‌ను దొంగలకు లీజుకిచ్చేసిందా పోలీసు?

అంత పెద్ద పోలీసు గాలము వచ్చినది. కాని వరుసపైచిలుములు ఆపలంటే కొంతో తడబడుతున్నది. కాని టౌన్‌లో ప్రజలు అభిప్రాయాలు వినండి, ఈ మాట అనుమతి తప్పు లేదన్నిస్తాయి.

పోలీసులు సాధారణంగా దినచరామామా న్నుము ప్లేషాలో వేలం పాటలు పెట్టు కొని, మామూళ్ళు వసూలుకాకి తమ తమ ప్రాంతాలను లీజుకిస్తుంటారు. అప్పుడు వెల్లూరు టౌన్‌ను పోలీసు రాజ్యంగా, పోలీసు గాళ్ళు ఆధిపత్యంలో దొంగలు లీజుకిచ్చే నట్లుంది. అక్కడ లీజు వల్లి లాభం మనుగ్గుయిలే, ఈ లీజుకు కారణం అధ్వర్యు, అంత్యాలు. నెల్లూరు కైర్మెన్ లా అండ్ ఆర్డర్ సస్పెండ్స్ పెక్టెల్లిద్దరూ ఒక విధంగా పోలీసు గాళ్ళలో అరడజన్ల అధికారులు. ఇద్దరూ నిజాయితీపరులే; ఇద్దరూ పర్సనాలిటీ వున్నవారే; ఇద్దరూ వ్యసనాలకు దూరంగావుండే బుద్ధిమంతులు; ఇద్దరూ పోలీసు గాళ్ళ హుందాతనాన్ని, గౌరవాన్ని కాపాడే సర్వాధికారులు.

ఈ మంచితనం వలనో ప్లేషాకావెచ్చే పొరుపుకు మర్యాదలిచ్చడానికి అపకారస్తు వ్వచ్చేనో; పొరుపు ప్లేషాకు పోవలసిన అవసరం కల్గకుండా దెయ్యాలే పోతున్నారి. నెల్లూరులో దొంగతనం అనగానిరాత్రులు వుండరంలేదు. ఏ రోజు ఏ ప్రాంతంలో ఏదో ఒకమూల, ఏదోఒక ఇంట్లో నిలువు దోపిడి జరిగిపోతున్నది.

దొంగతనాలు జరగకుండా నివారించడం పెద్ద రహస్యమీకాదు. పోలీసులో ఆ శ్రద్ధ లోపించిందికాబట్టి పోలీసుగాళ్ళకు ప్రజలో నిశ్వాసం క్షీణించిపోతున్నది.

## టౌన్ కన్సూమర్ కౌన్సిల్

నెల్లూరు టౌన్ కన్సూమర్ కౌన్సిలకు కొత్తకార్యవర్గంఎంపికైంది. అధ్యక్షులుగా శ్రీ ఏ. సుందరరాజు, ఉపాధ్యక్షులుగా శ్రీ పి. శేషాచలం, కార్యదర్శిగా శ్రీ సి. హెచ్. రమణయ్య, కోశాధికారిగా శ్రీ అగస్త్యరెడ్డి వెంకురెడ్డి నియమితులైనారు. మరొక 12 మంది సభ్యులను నియమించాడు

కన్సూమర్ కౌన్సిల్ అనేది ఒకటుం దని నెల్లూరులో కన్సూమర్లకు తెలుసా? తెలిసేట్లుచేయడానికి కౌన్సిల్ ఎప్పుడైనా ప్రయత్నించిందా?

**కోట సుబ్రహ్మణ్యాశాస్త్రి**
**సంతాపసభ**

నాట్యాచార్యులు శ్రీ కోట సుబ్రహ్మణ్యా

—కూరవ 10వ పేజీలో

## సింహపురి

ఈ మధ్య పెద్దఉరిశిక్షలు రావడం హడావుడి చేసిపోవడం, అతర్వాత అసలుగానే మరచి పోయినట్లు వ్యవహరించడం మామూలై పోయింది.

పోలీసుగాళ్ళలోని ఈ అశ్రద్ధతో, నిర్లక్ష్యంవల్లనో దొంగలకు భారం చాలి తీరిపోయింది. దొంగతనాలు ఎన్ని జరిగినప్పటికీ పట్టుబడినవి చాలా తక్కువ. ఈ మధ్య ఒక్కరోజులోనే ఆరు దొంగతనాలు జరిగాయి. ఇవి కాక ఇంకా ఎన్ని జరిగాయో తెలియదు. ఇవి కాక ఇంకా ఎన్ని జరుగుతాయో తెలియదు.

ఈ దొంగతనాలు ఎవరు చేస్తున్నారు? ఎందుకు చేస్తున్నారు? ఎలా చేస్తున్నారు? ఎప్పుడు చేస్తున్నారు? ఎక్కడ చేస్తున్నారు? ఈ ప్రశ్నలకు సమాధానం పోలీసు గాళ్ళకు తెలియదు. ఎందుకంటే వారు ఈ ప్రశ్నలు వేసుకోరు. వేసుకోవడానికి వారికి సమయం లేదు. ఎందుకంటే వారు ఎప్పుడూ ప్లేషాలు వేలం పాటలు పెట్టడంలో, వాటిని పాడుకోవడంలో, మామూళ్ళు వసూలు చేసుకోవడంలో నిమగ్నులై వుంటారు.

ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే నెల్లూరు టౌన్‌ను దొంగలకు లీజుకిచ్చేసిందా పోలీసు అని ప్రజలు అనుకోవడంలో ఆశ్చర్యం లేదు.

# సణుగుడు

* వాతావరణ కాలుష్యోద్యమానికి కాలుష్యం
* రాజకీయ ఫ్రీలాన్సర్, జె తె రెడ్డి!

నెల్లూరులో వాతావరణ కాలుష్య నివారణోద్యమానికి కాలుష్యం పట్టింది. ఆటు రోగికి వైద్యంచేసే డాక్టరుకు ఆ రోగం అంటుకోవడం ఎంత సహజమో, ఎప్పుడూ కాలుష్యంగుంటే మాట్లాడేవాడు ఆ కాలు ష్యానికి లోనుకావడం అంత సహజం.

అయితే ఈ ఉద్యమ సమస్య పార్టీకా మిక కాలుష్యంకాదు. ఏ ప్లాయింట్ డ్రైవ్ మెంట్ ప్లాంట్ పెట్టి నివారించడానికి; లేక కాలుష్యంకాదు. వెదజల్లి మరో హరితం పీపాలేయడానికి; మునిసిపాలిటీ కళ్ళు తెరవడం - ట్రాక్టరుపెట్టి తోలించేయడా నికి; ఇది ఒక రాజకీయ కాలుష్యం; పెత్తందారీ తనపు దుర్భర కాలుష్యం.

నెల్లూరులో ఎన్విరాన్ మెంటల్ సొసైటీని తొలిగా ప్రారంభించింది ఇంజనీర్ మల్లికార్జున. తన వ్యక్తిగత బలహీనతల కోసం, తనలోని వ్యక్తిగత స్థాన సంపదను ఆదరించడం వెన్నెం లేసుకొనే మల్లికార్జున. వాతావరణ సమస్యలపై ఎవరితో తీకొనడానికి వెనుకాడేవాడుకాదు. పైపెచ్చు పట్టుదలవున్న మనిషి. ఎన్విరాన్ మెంటల్ సొసైటీ ఎన్నికలకోసం ప్రజలు ఎదురుచూస్తూ వుండగానే ఈ సంస్థ ఆకస్మికంగా మాయమైపోయింది.

ఈ సంస్థ ఎందుకు మాయమైపోయిందో ఎవరికీ తెలియదు. ఈ సంస్థ ఎందుకు మాయమైపోయిందో తెలుసుకోవడానికి ఎవరూ ప్రయత్నించలేదు. ఈ సంస్థ ఎందుకు మాయమైపోయిందో తెలుసుకోవడానికి ఎవరూ ప్రయత్నించకపోవడానికి కారణం ఏమిటో ఎవరికీ తెలియదు.



విద్యానగర్ ఇంజినీరింగ్ కాలేజ్ ఆడిటర్ హాస్టల్ భవన ప్రారంభోత్సవ సభలో - కరస్పాండెంట్ వేదుదవల్లి వర్మనారాయణరెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ ఐ. గోపిరెడ్డి, రాజధాని శాసనసభ్యులు వి. సుధాకరరావు, కాలేజ్ ఉపాధ్యక్షులు, వ్యవసాయ మంత్రి ఎం. జనార్దన రెడ్డి, కలెక్టర్ కె. రాజు, విధాన ఎమ్మెల్యేలు పి. వి. కేశవరెడ్డి, పసల వెంకయ్య.

# మైకా కార్మిక సంక్షేమసభ్యులు స్వసంక్షేమంతప్ప మరేమీ పట్టించుకోవడం లేదు!

కేంద్ర మైకా కార్మిక సంక్షేమ సంఘం సభ్యులుగా శ్రీ ఎం ఆర్ రెడ్డి, శ్రీ సిసిసు బ్బయ్య నియమితులైనారు. రాష్ట్ర సంఘం సభ్యులుగా శ్రీ దొడ్డే రామ్మోహన్‌రెడ్డి, శ్రీ ఎం. ఎం. రెడ్డి, శ్రీ కె వెంకటసుబ్బయ్య, శ్రీ వి రాఘయ్య (ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు) శ్రీమతి కె యశోదమ్మ (కలికిరి) నియమితులైనారు.

ఆంధ్ర కార్మిక రక్షణ చట్టమున్నా, మైకా కార్మిక సంక్షేమ సంస్థ సభ్యులు పదిలో పన్నెండు ప్రయాణఖర్చులు, వసతి ఏర్పా

## జిల్లావార్తలు

యాత్రలకు వాడుకోవడంతప్ప కార్మికుల సంక్షేమం గురించి పట్టించుకోవడమేలేదన్న

—కొరవ గోపీ

# 'కావలికి మంత్రిత్వం కావాలంటే నా పదవి ఇస్తాను తీసుకోండి'!

మా నియోజకవర్గంలో గుర్తింపుకార్డిన పని ఏదీ చేయలేకపోయాను - ఎమ్మెల్యే యానాదిరెడ్డి!

మీ నియోజకవర్గంలో అన్నీవున్నాయి. ఒక్క మంత్రిపదవితప్ప, అది కావాలంటే నా పదవియిస్తాను తీసుకోండి - జనార్దనరెడ్డి.

మొన్న 15 వ తేది అందంలో జరిగిన ఒక సభలో వ్యవసాయమంత్రి శ్రీ ఎం. జనార్దనరెడ్డి, ఎమ్మెల్యే శ్రీ కలికిరి యానాదిరెడ్డిల మధ్య జరిగిన ఉపరసనుంభాషణం ఇది, శ్రోతలను మహదానంద కందళిత హృదయులనుచేసి, కడుపు బ్బ నవ్వించింది. తమంపాటితో మన్వట్లుంటే, తలపుపెక్కులో నేర్పుంటా అన్నట్లుగా జరిగిన ఈ సరస సంభాషణాతీరిది :ది దవగా-ఎద్దిది!

యానాదిరెడ్డి, కావలిలో ప్రభుత్వ మహిళా కళాశాల నెలకొల్పాలని ముఖ్యమంత్రికి నా విన్నపం.

జనార్దనరెడ్డి: కొత్తకాలేజీలు స్థాపనకు ప్రభుత్వం నిర్ణయంలేదు కమిటీ నిర్ణాటు చేసుకొని మీరే పెట్టుకోండి!

యానాదిరెడ్డి: మా వద్ద ఆ రకమైన ఎక్కడుంది?

జనార్దనరెడ్డి: మీరు రెండు సార్లు మంత్రుల కొంగుపట్టి వెళ్ళవచ్చే రెండు కాలేజీలకు సరిపడా రమ్మవస్తుంది.

యానాదిరెడ్డి : ఉహూ! అంతకి మా రోడ్డురెడిపోతే, మంత్రులు పట్టి చూపడమే లేదు

జనార్దనరెడ్డి ; ఉదుంది చిన్నపనులు కూడా మేముచేయాల్నా మంత్రాను, మొగుకూడుల మధ్య తిరగడం మానుకొని దగ్గడుండి రాయించుకోవచ్చుగా!

యానాదిరెడ్డి : నేను కావలిలో లేకపోయినా జరగాల్సిన పనులు జరిగిపోతూనే వుంటాయి; ప్రజలకు ఆ విశ్వాసం వుండబట్టే 10 వేల మెజార్టీతో గెల్పాను తెల్సా!

జనార్దనరెడ్డి : యానాదిరెడ్డిగారు బహు నేర్పరులు; నా మనిషిని తెచ్చుకోవడానికి వారిగ్గరకువస్తారు; నీమనిషిని తెచ్చడానికి శ్రీనివాసులురెడ్డి దగ్గరకు వెళ్తారు; మా ఇద్దరి మనిషినీ కాదని తెచ్చడానికి తెన్నా రెడ్డిగారి దర్శనంచేస్తారు కావలిలో రెండు శిలాయాలున్నాయి, ఏ నాయకుడైనా పరవస్తుపోలనే కోరుకుంటే ఒక ఆలయానికి తీసుకవెళ్తారు; పైకి రావాలని తలిస్తే మరొక శిలయాన్ని చూపిస్తారు.

**జలదంకి సభలో జనార్దనరెడ్డి యానాదిరెడ్డి సరస సంభాషణ**

ఆంతకుముందే యానాదిరెడ్డిగారు జనార్దనరెడ్డిని కావలి శిలయానికి తీసుకవెళ్ళి దర్శనంలగా పూజలు పునస్కారాలు జరిపించారు; పూజలు పునస్కారాలు జరిపించారు ఇక పురోగతి కాంచిచే శిలయమో లేక, పరనకోసే గుడో మాకు తెలియదుగాని - యానాదిరెడ్డిగారికి కాను రెండుసార్లు ఎమ్మెల్యే అయినా, దెవ్వకో దగ్గవని ఏదీ చేయలేదన్న జ్ఞానోదయం ఇన్నాళ్ళకైనా కల్గినందుకు కావలిప్రజలు సంతోషపడాలి యానాదిరెడ్డిగారికి మనోవికాసం కల్గినందుకు ఆయన్ను కావలి పొదలు కనిపెట్టి, వెల్లుంటగలిగితే ఇతర ఎమ్మెల్యేలు, మంత్రులార్థమున

# నెల్లూరు నలుచెఱుగుల్లో
## విమర్శకుడు

జనార్ధనరెడ్డి

స్వపరిపాలనమంత్రి శ్రీ ఎల్. జనార్ధన రెడ్డి ఈరోజు (22 తేది) నెల్లూరు రావలసి వుంటుంది. ఆపద్ధర్మ శ్రీ జే.పి. లాల్ రాష్ట్రపర్యటన కారణంగానో మానుకున్నారు.

### పి డబ్ల్యు డి టెండర్లలో రెండు లక్షలు స్వాహా?

నెల్లూరు డివిజన్ పి డబ్ల్యు డి కార్యాలయంలో మరోసారి టెండర్ల గోల్మాల్ జరిగినట్లు తెలుస్తున్నది. సర్వేపల్లి, జాఫర్ సాహెబ్, నెల్లూరు కాలువల మరమ్మత్తుకు 20 లక్షల రూపాయల నిధులు వస్తాయి. ప్రతి సంవత్సరం ఏప్రెల్, మే నెలలో సీజను పనుల క్రింద ఈ మాదిరి టెండర్లు పిలుస్తుంటారు. ఈ సారి ఎందువల్లనో ఆలస్యం జరిగింది. పైపెచ్చు ఆలస్యం జరుగుతున్నదని, కాలువల్లో నీళ్ళు పారడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు కూడా! సాంప్రదాయం ప్రకారం జూలై మొదటివారంలో కాలువలకు నీళ్ళు వదలాలి. కాని జూన్ ఆఖరులో టెండర్లు పిల్చారు. కనీసం రెండు నెలల వ్యవధి కావాలి. మరమ్మత్తులకు. అంతకాలం నీళ్ళు వదలకుండా వుంచాలి; లేదా పనులకోసం గడువు నిర్ణయించాలి; పనులు తెలిగా జరుపుకోవాలి!

టెండర్లు జరిగిన పద్ధతి చూస్తుంటే ఈ అంతట్లో ఏదో మతలబు కనిపిస్తున్నది.

టెండర్ల సమయంలో షరా మామూలుగా కాంట్రాక్టర్లు పోటీపడకుండా కాంప్రమైజ్ చేసుకొనట. ఈ రాజీలో ఇవ్వడానికి ఒక యాభై వేలను రెండు లక్షలకు మొత్తం చెప్తున్నారు. ఇలా పంచుకున్న పైమొత్తం క్రింది వరకు కొందరు పంచుకున్నారట. కాంట్రాక్టు తీసుకున్న వారిలో కూడా బినామీ దారులు ఎక్కువగా వున్నట్లున్నారు. త్వరలో రిటైర్ కాబోతున్న ఒక అధికారి, అందర్నీ ప్రతిమాటకూ పనులు తాను చేయిస్తానని చెప్పి బినామీ పేర్లతో పనులు తీసుకొన్నట్లు తెలుస్తున్నది. ఈ దరువు చూస్తుంటే ఇక ముందు కాదు, రెండైన లక్షలూ అధికార్ల జేబుల్లోకి పోయి పూడిపోయిన కాలువలు పూడిపోయినట్లే వుండిపోతాయన్న సందేహం కల్గుతున్నది. ఈ అనుమానాన్ని బలపరచే మరొక విషయం. గుంటూరు ఎస్ ఇ చేత ఆర్డర్స్ తీయించి పనులు మొదలు పెట్టాలన్న నియమాన్ని తుంగలో తొక్కి పారేయడం.

మా కాలువలకు మోక్షం కల్గించండి మహాప్రభో అని రైతులు ఏడాదినుంచి ఆందోళన చేసినా నిద్రపోతుండిన అధికార్లు ఇప్పుడు హడావుడిగా టెండర్లు పిలవడం, రాత్రికిరాత్రి వర్క్ ఆర్డర్లు టైప్ చేయించి పంపకం పెట్టవలసిన అవసరమేమి వచ్చింది? కాలువలు పూడిక తీయకుండా, బిల్లులు తొలగింపు అని రెడ్డి రికార్డులలో వ్రాసి, ఎస్టిమేషన్లను రెడీ చేసిందెవరు? ఇది కేవలం అధికార్ల స్థాయిలో జరిగిన గోల్మాల్ తనమా? లేక రాజకీయ వాదుల ప్రమేయమేదైనా వుందా?

కలెక్టర్ గారు తక్షణం ఈ టెండర్లపై స్వయంగా విచారణ జరపడం అవసరం.

### ఆక్రమణలు మళ్ళీ తొలగిస్తున్నారు

నెల్లూరుపట్టణంలో వందరోజుల పథకం అర్ధాంతరంగా పెట్టినా బాకీలు గింకీలు పీకి పారేస్తున్నారు. బృందావనం, ఆర్.టి.సి. బస్టాండు ప్రాంతాలు విశాలంగా కన్పిస్తున్నాయి. వెల్లింగుషాపులు, లేతులు, వర్కుషాపులు తరలింపుకూడా ప్రారంభమైంది. మునిసిపాలిటి, పోలీసు కలిసి తీసుకున్న మంచి నిర్ణయమిది.

ఆక్రమణలు తీయడంతో తమ బాధ్యత తీరిందని సరిపెట్టుకోకుండా, ఆ తర్వాత అవి ఏర్పడకుండా జాగ్రత్తపడగల్గితే వీధుల్లో అప్పుడప్పుడు ఈ యుద్ధసీన్ల అవసరముండదు.

### అధికారవర్గం

విద్యుచ్ఛక్తిశాఖ నెల్లూరుటౌను ఎడిషనల్ ఇన్ఛార్జి శ్రీ బి.వి. యస్. నాయుడు పొడుగు కూడా బదిలీగావింపబడి ఆయనస్థానంలో శ్రీ సి. సుధాకరరెడ్డి నియమింపబడి ఛార్జి తీసుకున్నారు.

శ్రీ నాయుడు, పై అధికారులకు క్రింది ఉద్యోగులకు, వినియోగదారులకు అందరికి అనుకూలంగా వుండిన సౌమ్యుడు. శ్రీ సుధాకరరెడ్డి కూడా నెమ్మదైన యువకుడుగానే కనపడుతున్నారు.

### నారాయణలో 300- కోరాలో 250 సీట్లు

నెల్లూరు కోచింగ్ సెంటర్లు ఈసారి ఎమ్ సెట్ ఫలితాలలో అపూర్వ విజయం సాధించాయి. ఒక్క కోరా కోచింగ్ సెంటర్ లోనే మెడికల్లో 105, ఇంజనీరింగ్లో 160 మంది సీట్లు సంపాదించారు. ఇందులో వందలోపల ర్యాంకుల సంఖ్య 82. రాష్ట్రం మొత్తంమీదున్న సీట్లలో కోరాకు 16 శాతం లభించాయట

—తరువాయి 7 వ పేజీలో


## తేజ్ నికేతన్ లేడీస్ హాస్టల్

28/615. పరేకార్ పేట - నెల్లూరు.
(సర్వోదయా కాలేజి వెనుక) మెయిన్ రోడ్

విద్యార్థినుల సంరక్షణ, శ్రేయస్సుకు
'తేజ్ నికేతన్' లేడీస్ హాస్టల్
రవాణా వసతులతో, కళాశాలలకు, కోచింగ్ సెంటర్లకు సమీపాన
1989 నవంబరు 10వ తేదిన
స్థాపించబడింది. విద్యార్థినుల తల్లిదండ్రులు ఈ సదవకాశాన్ని
సద్వినియోగ పరచుకోడానికి సంప్రదించవలసిన చిరునామా
కరస్పాండెంట్
తేజ్ నికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్
రైల్వేఫీడర్స్ రోడ్-కోవూరు

ఫోన్ : 4089

## శ్రీ బాలాజీ బెల్ట్స్ & సీల్స్ కార్పొరేషన్

16/334-ఎ, ట్రంక్ రోడ్
రమాకాంత్ లాడ్జి ప్రక్కన-నెల్లూరు.

అన్ని కంపెనీలవి, అన్ని సైజులవి, వి బెల్ట్స్, ఫ్లాట్ బెల్ట్స్, నెల్లూరులో ఇంతవరకు దొరకని రబ్బర్ ఆయిల్ సీల్స్, రబ్బర్ హోస్‌పైప్స్ హోల్‌సేల్ ధరలకే లభించును

Balaji Tools & Bearings sister concern

మేనేజింగ్ పార్ట్నర్: కృష్ణమూర్తి

## శ్రీ పద్మజా రెసిడెన్షియల్ స్కూల్

SAI

ఫోన్ : 7710

- SSC మరియు 9వ తరగతి (BOTH MEDIA)
- క్లాసులు ప్రారంభం 2-7-1990 నుండి
- బాలురకు మాత్రమే హాస్టలు వసతి
- వివరాలకు మా "శ్రీ పద్మజా కోచింగ్ సెంటర్ & డే స్కూల్"లో సంప్రదించండి.

ఒకసారి రిజిస్టర్ నెంబర్‌ను గమనించండి. 1990 మే నెలలో వెలువడిన SSC ఫలితాలలో మా డే స్కూలు విద్యార్థిని/విద్యార్థులు వరుసగా (25 మందికి 23 మంది) వివిధ శ్రేణులలో ఎలా పాసైనారో:

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1 | కె. బి. జె. సురేష్ | 1008879 | ఫస్ట్‌క్లాస్ | 13 | టి. కోటేశ్వరి | 1008891 | థర్డ్‌క్లాసు |
| 2 | బి. కృష్ణవేణి | 1008880 | సెకండ్ క్లాసు | 14 | ఎల్. వి. నారాయణ | 1008893 | థర్డ్‌క్లాసు |
| 3 | ఓ. హరినాథ్ | 1008881 | ఫస్ట్‌క్లాసు | 15 | జి. ఎ. రామరాజు | 1008894 | థర్డ్‌క్లాసు |
| 4 | టి. హరీంద్రరెడ్డి | 1008882 | ఫస్ట్‌క్లాసు | 16 | కె. జగదీష్ | 1008895 | సెకండ్‌క్లాసు |
| 5 | కె. సునీల్‌కుమార్ | 1008883 | సెకండ్ క్లాసు | 17 | ఎ. తులసిలత | 1008897 | ఫస్టుక్లాసు |
| 6 | బి. వేణు | 1008884 | ఫస్టుక్లాసు | 18 | కె. అమరావతి | 1008898 | సెకండ్‌క్లాసు |
| 7 | బి. వి. సురేష్ | 1008885 | థర్డ్‌క్లాసు | 19 | ఎ. అనిత | 1008899 | ఫస్టుక్లాసు |
| 8 | జి. చంద్రశేఖర్ | 1008886 | సెకండ్ క్లాసు | 20 | కె. గోపాలరెడ్డి | 1008900 | థర్డ్‌క్లాసు |
| 9 | పి. దిలీప్‌కుమార్ | 1008887 | సెకండ్ క్లాసు | 21 | కె. స్వర్ణలత | 1008901 | ఫస్టుక్లాసు |
| 10 | పి. గిరిప్రసాద్ | 1008888 | సెకండ్ క్లాసు | 22 | కె. శ్రీనివాస్ | 1008902 | ఫస్టుక్లాసు |
| 11 | డి. ఎస్. ఎల్. ఎ. ప్రసాద్ | 1008889 | సెకండ్ క్లాసు | 23 | పి. డేవిడ్‌రాజు | 1008903 | సెకండ్‌క్లాసు |
| 12 | పి. మోసస్ | 1008890 | సెకండ్ క్లాసు | | | | |

ఇంగ్లీషు మీడియం 100% తెలుగు మీడియం 90%

పరీక్షలు వ్రాసినవారు : 25 పాసైనవారు : 23 ఫస్ట్‌క్లాసు : 8 సెకండ్‌క్లాస్ : 10 థర్డ్‌క్లాస్ : 5

-: రెసిడెన్షియల్ స్కూల్ వివరములకు :-

## శ్రీ పద్మజా కోచింగ్ సెంటర్ & డే స్కూల్

హెడ్డాఫీసు : యం.జి. బ్రదర్స్ ప్రక్కన, నెల్లూరు-3 బ్రాంచ్ : 43, స్టేట్ బ్యాంక్ కాలని, నెల్లూరు-4.

# నెల్లూరుముచ్చట్లు

(కవి మేకి కాదు)

మెడికల్ పరీక్షలో కోర్ విద్యార్థి కోడుగిని శ్రీకాంత్‌కు కర్ణాటకలోనీ మణిపాల్ మెడికల్ కాలేజీలో ఎం. బి. బి. ఎస్. సీటు వచ్చినా, ఫీజు కట్టలేని పరిస్థితిలో ఉన్నాడు. ఈ విషయం తెలిసిన వెంటనే నెల్లూరు ఎమ్మెల్యే శ్రీ ఆనం రామనారాయణరెడ్డి తన వంతు సహాయంగా 10,000 రూపాయలు ఇవ్వడానికి ముందుకు వచ్చారు. ఇంకా కొంత మొత్తం అవసరమవుతుంది

